# పరిశీలనా శక్తి

**1. స్వమానము –** నేను దివ్యబుద్ధిధారీ ఆత్మను... పరిశీలనా శక్తితో సంపన్నంగా ఉన్నాను...

– 'పరిశీలనా శక్తి ఎంతెంతగా తీవ్రమవుతూ ఉంటుందో, అంతంతగా సఫలత లభిస్తూ ఉంటుంది.'

– 'ఒకవేళ పరిశీలనా శక్తి లేకపోతే విజయులుగా అవ్వలేరు.'

– 'పరిశీలనా శక్తి చిన్న విషయము కాదు. దీని ఆధారంతో కూడా నంబరు తీసుకోవచ్చు! ఏ పరిస్థితినైనా, ఎటువంటి సంకల్పం ఉన్న ఆత్మనైనా, వర్తమానాన్ని మరియు భవిష్య కాలాలను కూడా పరిశీలించగల అభ్యాసము కావాలి.'

**– శివ భగవానువాచ**

**2. యోగాభ్యాసము**

**1.** నేను దివ్యబుద్ధిధారీ ఆత్మను... పరిశీలనా శక్తితో సంపన్నంగా ఉన్నాను... ఈ స్వమానాన్ని రోజంతటిలో కనీసం 10 సార్లు లోతుగా అభ్యాసము/అనుభవము చేద్దాం...

**2.** రోజంతటిలో అనేకసార్లు ఇలా అభ్యాసం చేద్దాం – బాప్‌దాదా యొక్క ఆశీర్వాద హస్తము నా తలపై ఉంది, బాప్‌దాదా నన్ను విశేషంగా పరిశీలనా శక్తితో సంపన్నంగా చేస్తున్నారు...

**3. ధారణ – అంతర్ముఖత**

– అంతర్ముఖత ధారణ ఎటువంటి విశేష ధారణ అంటే ఈ పరిపక్వ అవస్థలో సాధకుడు సర్వ గుణాలు మరియు శక్తులను జాగృతి చేసుకోగలుగుతాడు. మరి ఈ ప్రపంచంలోకల్లా సర్వ శ్రేష్ఠ సాధకులమైన మనము ఎందుకు ఈ ధారణను మన జీవితంలోకి తీసుకురాకూడదు! ఇది స్వయంతో జరిగే మౌన సంభాషణవంటిది, ఇది ఎల్లప్పుడూ సరైన మార్గమునే చూపిస్తుంది. నాలుగు రకాల నిశ్చయాలలోకల్లా ఇది ముఖ్యమైనది, దీనినే స్వయంపై నిశ్చయము అంటారు. ఈ ఆధారంతోటే ఇతరులపై నిశ్చయం కలగడానికి మార్గం తెరుచుకుంటుంది. పరిశీలనా శక్తి ఈ ధారణను ఆశ్రయం చేసుకుని వృద్ధి అవుతుంది.

**4. చింతన –**

– పరిశీలనా శక్తి అంటే ఏమిటి? జీవితంలో దీని మహత్వము మరియు ఆవశ్యకత ఏమిటి?

– ఈ శక్తితో నాకు ఎప్పుడెప్పుడు విజయం లభించింది? మీ విజయాన్ని మాటలలో వర్ణించండి.

– ఈ శక్తికి దోహదపడి సహయోగిగా నిలిచేవి ఏవేవి?

– ఈ శక్తి గురించి అవ్యక్త బాప్‌దాదా ఉచ్చరించిన మహావాక్యాలు ఏమిటి?

**5. స్వరాజ్యాధికారుల కొరకు –** ప్రియమైన స్వరాజ్యాధికారుల్లారా! సర్వ శక్తులను సరైన విధంలో కార్యరూపంలో వినియోగించడానికి ఆధారము 'పరిశీలనా శక్తి' మాత్రమే. ఎంతగా ఆత్మ శుద్ధ సంకల్పాలలో, శ్రేష్ఠ సంకల్పాలలో రమిస్తూ ఉంటుందో, ఎంతెంతగా బాబా ప్రేమలో యథార్థంగా లీనమై ఉంటుందో, అంతగా ఈ శక్తి అద్భుతం చేసి చూపిస్తుంది. అంతే కాదు, ఈ శక్తియే ఇతర శక్తులను సరైన సమయంలో కార్యంలోకి తీసుకువస్తుంది. ఎందుకంటే పరిశీలన లేనిదే మనం సరైన నిర్ణయాలు తీసుకోలేము, ఇతర శక్తులను సరైన విధంగా కార్యంలో పెట్టలేము. మరి మనం బాప్‌దాదా ఛత్రఛాయ క్రింద ఉండి స్వచ్ఛమైన బుద్ధితో ఈ శక్తిని సరైన విధంగా ఎందుకు వికసింపజేసుకోకూడదు!